# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : పొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 203 మంగళవారం 3 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5




విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209

## వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా

# ఆదుకోవాలి

హైదరాబాద్ (సెప్టెంబర్ 2) : ప్రజలు కష్టాల్లో ఉన్నారు సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని వాపోయారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు, కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడంపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈరోజు (సోమవారం) తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని.. వరద బాధితులను అన్ని విధాలుగా

మిగతా 2లో...

## వరద నష్టం

# రూ.5 వేల కోట్లు

- తక్షణం రూ. 2వేల కోట్లు విడుదల చేయాలి
- జాతీయ విపత్తుగా ప్రకటించాలి
- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా ప్రధానికి ఆహ్వానం
- నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.10 వేల - చొప్పున పరిహారం
- ముఖ్యమంత్రి పర్యటన
- ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పంట, ఆస్తి నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన
- నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాక

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వానలు, వరదలతో ఇప్పటి వరకు రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. హైదరాబాద్లో రివ్యూ అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం జిల్లాకు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ.



అతి భారీ వర్షం కురిసిందని, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పై అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారని, మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. జిల్లాల పర్యటనకు ముందు ప్రధాని మోదీకి లేఖ రాసిన రేవంత్ తెలంగాణలో పరిస్థితులను వివరించారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వానలు, వరదలతో ఇప్పటి వరకు రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కేటాయిం చాలని విజ్ఞప్తిచేశారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో జరిగిన నష్టాన్ని పరిశీలిం చడానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. హైదరాబాద్లో రివ్యూ అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం జిల్లాకు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి

2లో

## మమత సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'



### 3న అసెంబ్లీ ముందుకు

కోల్‌కతా (సెప్టెంబర్ 2) : అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన బిల్లును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆమోదించనుంది. ఇందుకోసం సోమవారంనాడు ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రతిపాదిత బిల్లుకు "అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ (వెస్ట్ బెంగాల్ క్రిమినల్ లాస్ అమెండమెంట్) బిల్లు

2లో

# వర్షాల ముప్పు పోలేదు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- వాతావరణ శాఖాధికారులు సూచన

హైదరాబాద్, (సెప్టెంబర్ 2) : తెలంగాణలో కూడా వర్షాలు బీభత్సం సృష్టించాయి. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో వానలు ఏకదాటిగా కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖమ్మం జిల్లా మరింతగా నష్టపోయింది. దీంతో అధికారులు ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దాదాపు 9 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి నారాయణపేట, గద్వాల జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. 20 సెంటీమీటర్లకుపైగా వర్షపాత నమోదు అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, మెదర్ జిల్లా ఎల్లో ఆలర్ట్ హెచ్చరికలు అధికారులు జారీ చేశారు. రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖాధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కురిసిన వానలకు పలు ప్రాంతాలు నీట మునిగాయని... ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల వరదలు మరింత పెరిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే ప్రయాణాలు, ఇతర పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు.

మిగతా 2లో...

## నిర్మల్ సహా రెండు జిల్లాలకు

# ప్రమాదం

### ఫైర్ డీజీ హెచ్చరిక



హైదరాబాద్, (సెప్టెంబర్ 2) : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు అగ్నిమాపక శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఫైర్ డీజీ నాగిరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రెండువేల మందికి పైగా రెస్క్యూ ఆపరేషన్‌తో రక్షించామన్నారు. ఖమ్మం, కోదాడ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో భావోద్వేగమైన సంఘటనలు చూసామన్నారు. కోదాడలో 450 మందిని ఏకకాలంలో రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఇలాంటి విపత్తు వస్తుందని గ్రహించి తమ సిబ్బందికి ఏడాది నుండి శిక్షణ ఇస్తున్నామన్నారు. వచ్చే రెండు రోజుల్లో నిర్మల్‌తో పాటు మరో రెండు జిల్లాలు ప్రమాదంలో ఉండే అవకాశం ఉందన్నారు. వచ్చే విపత్తును అంచనా వేసి తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. నేటితో ఖమ్మంలో రెస్క్యూ ఆపరేషన్ ముగిసిందన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది కేవలం రెస్క్యూ ఆపరేషన్ చేయడంతో పాటు ఫుడ్ మెడికల్

2లో




## భారీ వర్షాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం

సూర్యాపేట (సెప్టెంబర్ 2) : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు చేశారు. వర్షాల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఏం చేశారో ఎవరికి తెలియదని ఆరోపించారు.

ఖమ్మం ఘటనపై ప్రభుత్వ స్పందన లేదు...

ఖమ్మంలో ప్రజలు వరదలో చిక్కి 9గంటలు సహాయం కోసం ఎదురు చూసినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన ఎందుకు లేదని ప్రశ్నించారు. వరదల నుంచి ప్రజలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. హెలికాప్టర్ కోసం ఎదురు చూసినా రాలేదని ఓ మంత్రి

2లో



# భారీ వర్షాలకు 432రైళ్లు రద్దు

హైదరాబాద్ (సెప్టెంబర్ 2) : బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. వర్షాలకు 432రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. వీటితోపాటు మరో 140 రైళ్లు దారి మళ్లించినట్లు తెలిపింది. అలాగే 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు పేర్కొంది. వీటిలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, పలు పాసింజర్ రైళ్లు ఉన్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

ఏపీ, తెలంగాణలో రద్దయిన రైళ్లు ఇవే..

వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 80 రైళ్లు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అదే విధంగా

2లో

## గరకిపాడు వద్ద

# కొట్టుకుపోయిన రహదారి

- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన లారీలు

సూర్యాపేట, (సెప్టెంబర్ 2) : సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద భారీగా సరకు లారీలు నిలిచిపోయాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై 3 కిలోమీటర్ల మేర ఆగిపోయాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట

మిగతా 2లో...

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## ప్రకృతి విలయంపై కళ్లు తెరవాలి!

ఐదారేళ్ల కోసారి ప్రకృతి విలయం సృష్టిస్తోంది. చార్‌ధామ్ తరవాత వయనాడ్..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో విలయం చూస్తుంటే...మనలో కించిత్ మార్పు కూడా కానరావడం లేదు. ప్రకృతి విధ్వంసంపై ఎవరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎందుకు ఇలా జరుగుతుందో అన్న బాధలేదు. ప్రకృతిని మరమంతా విధ్వంసం చేస్తున్నాం. చెరవులను వదలకుండా వెంటచర్లు వేశారు. నదీతీర ప్రాంతాలను ధ్వంసం చేశారు. అలాగే చెట్టూచేమలను ధ్వంసం చేశాం. కొండలు గుట్టలు ధ్వంసం చేశాం. ఇవన్నీ మనం చేశామా అని చాలామంది ఆశ్చర్య పోవచ్చు. కానీ పచ్చి నిజమని ప్రకృతి మనలను పదేపదే హెచ్చరిస్తోంది. తన ప్రతాపం చూపుతోంది. అయినా మానం మారడం లేదు. తెలంగాణలో హైడ్రాతో ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను ఆక్రమించిన వారి భరతం పడుతోంది. దీనిపైనా అక్కసు వెళ్లగక్కుతున్నారు. చెరువులను అక్రమించిన పేదలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, అక్బరుద్దీన్, కెటిఆర్ లాంటి వారి జోలికి వెళ్లవద్దని కోరుతున్నారు. ధనవంతులైన ప్రజలు మాత్రం చట్ట ప్రకారం ఇళ్లు కొనుగోళ్లు చేస్తూ ప్రభుత్వానికి పైసా కూడా తక్కువ కాకుండా పన్నుల కడుతున్నారు. ఈ క్రమంలో మనమంతా చెరువుల పునరుద్దరణకు పూనుకోవాలి. ప్రకృతి విలయానికి కారణమవుతున్న ఇసుక దోపిడీని అరికట్టాలి. కొండలు గుట్టలు ధ్వంసం చేయడం ఆపాలి. చెట్లను, అడవులను నరకుండా చూడాలి. ఇదంతా కూడా ప్రజలే చేయాలి. వారే స్వయంగా రంగంలోకి దిగాలి. తమ వనరులను పేదలైన నాయకులు దోచుకోకుండా చూసుకోవాలి. లేకుంటే ప్రస్తుతం వయనాడ్, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతన్న ప్రకృతి విలయం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు వణికి పోతున్నాయి. కనివినీ ఎరుగని రీతిలో గత రెండు రోజులుగా వర్షాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు. ఊళ్లన్నీ చెరువులుగా మారాయి. చెరువులు తెగిపోయాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో జలవిలయం ప్రకంపనలు సృష్టిస్తోంది. వరద నీటి ఉధృతితో పలు పట్టణాల్లోని కాలనీల్లోని పలు ఇళ్లు నీట మునిగాయి. ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. పలు ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. రైళ్లు రద్దు కావడంతోపాటు ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. విజయవాడ జల దిగ్బంధంలో ఉండిపోయింది. ఖమ్మం జిల్లా బాగా దెబ్బతింది. ఇప్పటికే ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఖమ్మం జిల్లాలో వాగులో పడి ఓ తండ్రీ కూతురు  కొట్టుకు పోయారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కేసముద్రం- ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసమైంది. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికులకు పోలీసులు అల్పాహారం, నీరు అందిం చారు. ఈ రైల్వే ట్రాక్ పూర్తిస్థాయిలో దెబ్బతింది. రైల్వే ట్రాక్ కింద ఉం డే కంకర మొత్తం వరదకు కొట్టుకుపోయింది. దీంతో విజయ వాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు 24 రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేసింది. రైల్వే అధికారులు కేసముద్రం- ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నారు. రైల్వేకు సంబంధించిన ట్రాక్‌లు కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్‌లు తెగిపోవడం రైళ్లు నిలిపివేశారు. 80 రైళ్లు రద్దు, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్ -విజయవాడ రూట్‌లోనే అత్యధిక రైళ్లు రద్దయ్యాయి. పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిం చింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్‌లో జనజీవనం స్తంభించింది. సింహాద్రి, మచిలీపట్నం, గౌతమి, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, గంగా-కావేరి, చార్మినార్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. వాయుగుండం తీరం దాటినప్పటికీ వర్షాలు వీడలేదు. తెలంగాణను శనివారం కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఏపీలో వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ గత రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పరవళ్లు తొక్కుతున్నాయి.

## భారీ వర్షాలకు 432రైళ్లు రద్దు

మరో 48 ట్రైన్లను దారి మళ్లిస్తున్నట్లుగా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. విజయవాడ- సికింద్రాబాద్- విజయవాడ, గుంటూరు- సికింద్రాబాద్, కాకినాడ పోర్ట్- లింగంపల్లి, గూడూరు- సికింద్రాబాద్, సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్, భద్రాచలం- బల్లార్షా, కాజీపేట- డోర్నకల్, బల్లార్షా- కాజీపేట, భద్రాచలం- సికింద్రాబాద్, హైదరాబాద్ -షాలిమార్, సికింద్రాబాద్ -విశాఖపట్నం సహా పలు రైళ్లు రద్దయ్యాయి.

తెలంగాణలో బస్సులు రద్దు..

మరోవైపు హైదారాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. ఈ మేరకు 560కి పైగా బస్ సర్వీసులు రద్దు చేస్తూ టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో 160, వరంగల్ 150, రంగారెడ్డి 70కి పైగా బస్ సర్వీసులు రద్దు చేసినట్లు టీజీఎస్ ఆర్టీసీ తెలిపింది.

## నిర్మల్ సహా రెండు జిల్లాలకు ప్రమాదం

ఎమర్జెన్సీని కూడా చేరవేస్తుందన్నారు. సెల్ఫీల కోసం చాలామంది వరద ప్రాంతాలకు వస్తున్నట్లు గుర్తించామని.. ఖమ్మంలో సెల్ఫీల కోసం వచ్చిన వారి వల్ల ఎన్డీఆర్‌ఎఫ్ ఆపరేషన్‌కు ఆటంకం కలిగిందని తెలిపారు. విపత్తుల సమయంలో ఎవరూ కూడా బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెల్ఫీల మోజులో పడి ప్రాణాలు కొని తెచ్చి పెట్టుకోవద్దని ఫైర్ డీజీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

హమ్మయ్య.. తప్పిన గండం..

మరోవైపు 48 గంటలుగా పడుతున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు.. హైదరాబాద్ వాతావరణ శాఖ తీయటి కబురు చెప్పింది. తెలంగాణ రాష్ట్రానికి వాన గండం తప్పింది. బంగాళాఖాతంలో వాయుగుండం పూర్తిగా బలహీన పడిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అయితే.. రాష్ట్రంలో నేడు పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మంగళవారం నుంచి మాత్రం మోస్తరు వర్షాలు మాత్రమే రాష్ట్రంలో కురుస్తాయని భారీ ఊరటనిచ్చే వార్తను వాతావరణ శాఖ చెప్పింది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ వాసులకు కూడా బిగ్ రిలీఫ్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే.. భాగ్యనగరంలో ఇవాళ ఎలాంటి భారీ వర్షాల్లేవ్.. మోస్తరు వర్షం మాత్రమే నేడు కురిసే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు.. రాష్ట్రానికి ఐఎండీ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే.. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో నేడు భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉంది. ఖమ్మం జిల్లాకు మాత్రం భారీ వర్షం ముంపు లేకపోవడంతో జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## గరకిపాడు వద్ద కొట్టుకుపోయిన రహదారి

మండలం గరికపాడు వద్ద జాతీయ రహదారి కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మరోమార్గం లేక ఆ వాహనాల డ్రైవర్లంతా పడిగాపులు కాస్తున్నారు. వారంతా రహదారిపైనే భోజనం చేస్తున్నారు. కోదాడకు చేరుకున్న వాహనాలను పోలీసులు మిర్యాలగూడ వైపునకు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాహనదారులు కోదాడ వైపు రావద్దని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ముంపు బారిన పడిన రైతు సోదరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ఊటుకూరు, దేవపుడి, వణుదుర్రు, ఉప్పరగూడెం, కోమర్రు గ్రామాలలోని ముంపు బారిన పడిన పొలాలను  మండల వ్యవసాయ అధికారి బి. వేణు మాధవ్,మండల తాహసిల్దార్  ఎస్. కె. సుభాని మరియు మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు  జి.  వెంకటమణి సందర్శించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ముంపు బారిన పడిన పొలాలలోని నీటిని త్వరితగతిన బయటకు పోయే విధంగా కాలువలు తీసుకోవాలని అధిక నీరు బయటకి పోయిన తర్వాత పైరు త్వరగా కోలుకోవడానికి ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ పైపాటుగా వేయాలని తెలిపారు.. అదే విధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తెగుళ్ళు ఆశించే ప్రమాదం ఉంది కనుక లీటర్ నీటికి ఒక గ్రాము కార్బన్డిజం మందును వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టినాక పిచికారి చేసుకోవాలని తెలియజేసారు. రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ముంపు గురించి పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని తహసిల్దార్ ఎస్.కె. సుభాని మరియు మండల వ్యవసాయ అధికారి వేణుమాధవ్ తెలియజేశారు.

## మమత సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'... 3న అసెంబ్లీ ముందుకు

2024"గా పేరు పెట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ట్రెయినీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు తీవ్ర సంచలనమైన నేపథ్యంలో కఠినమైన అత్యాచార వ్యతిరేక బిల్లును పదిరోజుల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించనున్నట్టు మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాగా, అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణశిక్ష పడేలా ఈ బిల్లు ప్రతిపాదించనుంది. బిల్లుపై ఎన్ని గంటల సేపు చర్చ జరపాలనే దానిపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సోమవారం సమావేశపై ఒక నిర్ణయం తీసుకోనుంది. ఈ బిల్లుకు బీజేపీ మద్దతు తెలిపే అవకాశాలున్నట్టు తెలిసింది. ఈనెల 3వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ తెలిపారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసుపై సీబీఐ రెండు సమాంతర దర్యాప్తులు జరుపుతోంది. మొదటిది అత్యాచారం, హత్య కేసుకు సంబంధించినది కాగా, రెండవది ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆర్థిక అవకతవలకు సంబంధించినది. ఈ నేరానికి సంబంధించి కోల్‌కతా పోలీస్ సివిక్ వాలంటీర్‌ను అరెస్టు చేశారు.

## భారీ వర్షాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం

నిస్సహాయత వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి పాలించే అర్హత ఉందా అని నిలదీశారు.

ఆర్మీ హెలికాప్టర్ ఎందుకు అడగలేదు...

భాధ్యత వహించి సంబంధిత మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడిన మంత్రి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం అందుబాటులో లేరా? అని నిలదీశారు. సీఎస్ అలెర్ట్?ను చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు కూడా ఇంటి నుంచి బయటకు రాకుండా ఉన్నారా అని అడిగారు. సీఎం, మంత్రులు ప్రధానికి ఫోన్ చేసి ఆర్మీ హెలికాప్టర్ కావాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

ఇంత ప్రాణనష్టం జరిగేది కాదు..

ప్రభుత్వం నుంచి సరైన అప్రమత్తత ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగేది కాదని తెలిపారు. ఒక సైంటిస్ట్?ను కోల్పోయే వాళ్లం కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ప్రకృతికి అప్పగించిందని విమర్శలు చేశారు. నిన్నటి మరణాలకు కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షల సహాయం అందించాలని కోరారు.

## వర్షాల ముప్పు పోలేదు

తెలంగాణ వ్యాప్తంగా కురిసిన వర్షాలకు ఇప్పటి వరకు దాదాపు పదిమంది వరకు మృతి చెందారు. భారీగా కురిసిన వర్షాలకు జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తెలంగాణలో భారీ నష్టం ఖమ్మం జిల్లాకు జరిగిందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఆ జిల్లాలో వరద బీభత్సానికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్థమైంది. మున్నేరు వాగు ధాటికి దిగువ ప్రాంతాలు నీట మునిగిపోయాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అక్కడే ఉంటూ పరిస్థితులపై సమీక్ష చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో చాలా కాలనీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. పాలేరు వాగు ప్రవాహం ధాటికి కోదాడ సమీపంలోని రామాపురం వద్ద ఉన్న క్రాస్ రోడ్ల బ్రిడ్జి తెగిపోయింది. దీంతో ఏపీకి వెళ్లే వాహనాలన్నీ నిలిచిపోయాయి. ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అటు వర్షాల ధాటికి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కూడా ఆగిపోయింది. న్ని ప్రాంతాలకు వర్షాలు భారీగా కురిసే ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంది. దీంతో వాగులో  గొర్రెల కాపరులు కొట్టుకుపోయారు. వాగు ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో చంద్రయ్య, అంకుష్ జారిపడిపోయారు. వాళ్లిద్దరిని స్థానికులు అతి కష్టమ్మీద కాపాడారు. వాళ్లను కాపాడినప్పటికీ 80 గొర్రెలు మాత్రం వాగులో చిక్కుకున్నాయి.

## వరద నష్టం రూ.5 వేల కోట్లు

కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందని, అధి కారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పై అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారని, మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. జిల్లాల పర్యటనకు ముందు ప్రధాని మోదీకి లేఖ రాసిన రేవంత్ తెలంగాణలో పరిస్థితులను వివరిం చారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు.

### బాధితులకు భరోసా..

ప్రజలను ఆదుకునేలా సూర్యాపేట కలెక్టర్కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు తెలిపారు. వర్షాల కారణంగా చనిపో యిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ.50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకు వచ్చేందుకు పని చేయాలని, రాజకీయా లకు ఇది సమయం కాదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### వరద ప్రాంతాల్లో సీఎం పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్రెడ్డి జిల్లాల పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలో వర్షాలపై హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష ముగిసిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా సీఎం రేవంత్రెడ్డి ఖమ్మం బయలుదేరారు. ఖమ్మం చేరుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. మున్నేరు వాగు చేసిన విధ్వంసాన్ని అధి కారులు సీఎంకు వివరించారు. అనంతరం ఆయా ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి ఈరోజు రాత్రికి ఖమ్మంలోనే బసచేయనున్నారు. నేడు మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# ఆశా వర్కర్ లక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలి

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** పనిభారంతో మృతి చెందిన లక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ,జక్లేర్ జాతీయ రహదారిపై ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఆగస్టు 21న రోజువారీ డ్యూటీ నిర్వహించి రాత్రి 11:30 గంటల వరకు రికార్డ్స్ రాసే పనిలో ఉండి కళ్ళు తిరిగి పడిపోగా ఆశ వర్కర్ లక్ష్మి ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ ఈనెల ఒకటవ తారీకు రోజు మరణించిందని,సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోవింద్ రాజ్ తెలిపారు. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు కర్ని పీ హెచ్ సీకమిటీ అధ్యక్షురాలు గోవిందమ్మ, ఇందిరమ్మ, యశోద, అమీనా బేగం, అనిత, నాగమ్మ, సుజాత, లక్ష్మి, అనురాధ, వెంకటమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్.

## - 15వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యే శ్రీహరి



**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. వైఎస్ 15వ వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాలను ఏకం చేశారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 104, 108, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అలుపెరుగని కృషి చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అమరచింత మండలం తుక్యానాయక్ తండాకు చెందిన సవరమ్మకు 28,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు కట్టా సురేష్ గుప్తా, మఖ్తల్ మాగనూరు మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, ఆనంద్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కున్ని నాగేందర్, శ్రీనివాస్, కావలి రాజేందర్, నూరుద్దీన్, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన డీఎస మహేష్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిఎస్ మహేష్ వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్ మహేష్ మాట్లాడుతూ... పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల్లో గుండెల్లో నిలిచాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీరల చందర్, బీసీ సెల్ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.


# వరద బాధితులకు అండగా జమాఅతె ఇస్లామి హింద్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చి సర్వం కోల్పోయి నిరాశరులైన 47 డివిజన్ వెంకటేశ్వర నగర్ లోని వరద బాధితులకు జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు బాధిత కుటుంబాలకు ఇండ్ల దగ్గరికి వెళ్లి మధ్యాహ్నం భోజనం పంపిణీ చేయడం జరిగింది. జమాఅతె ఇస్లామి హింద్ బాధ్యులు నిరాశరులైన వరద బాధితులతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కుటుంబాలకు సరైన నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు . మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ వెంటనే నిర్మించాలని అన్నారు జమాఅతె ఇస్లామి హింద్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ వరద బాధితులకు రాత్రి భోజన సదుపాయం మరియు రేపు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు జమాఅతె ఇస్లామి హింద్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యాక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ షేక్ రఫీ , మాజి పట్టణ అధ్యక్షులు ఖలిల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, నిజాముద్దీన్, గౌస్, యసుఫ్ షరీఫ్, ఫయాజ్, షెక్ ఇలియాస్ ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షులు ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయక చర్యల్లో కార్ ఇన్ ఆటో మార్ట్ సంస్థ యాజమాన్యం, సిబ్బంది

## -కార్ ఇన్ ఆటోమార్ట్ సంస్థ అధినేత అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం మున్నేరుకు వరద పోటెత్తింది.. ఫలితంగా ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతమంతా మున్నేరు వరద నీటిలో చిక్కుకుంది.. ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యలు అందిస్తున్న నేపథ్యంలో.. మానవీయకోణంతో సామాజిక సేవదృక్పథంతో ఖమ్మం జిల్లా కేంద్రంలోని కార్ ఇన్ ఆటోమార్ట్ సంస్థ అధినేత అబ్దుల్ అజీమ్ నేతృత్వంలో ఖమ్మం నగరంలోని కవిరాజ్ నగర్ ప్రాంతంలో చిక్కుకున్న సుమారు 30 మందిని బోట్ సహాయంతో సహాయక చర్యల్లో భాగంగా వారిని కాపాడారు.. అనంతరం ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ...ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా తమ సంస్థ ఆధ్వర్యంలో మానవీయకోణంతో సామాజిక సేవల్లో భాగంగా సహాయక చర్యలకోసం అర్ధరాత్రి కూడా తమ వంతు విధిగా విధులు నిర్వహించి 30 మంది స్థానికులను అపార్ట్మెంట్ వద్ద వరదనీటి ప్రవాహం ను%శీ%చి సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం లోతాము కూడా భాగస్వామ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు... సంస్థ అధినేత స్నేహితులు అబ్దుల్ వహీద్, శఫ్సత్ అలి, మున్ను భాయ్, మున్వర్ వసీమ్ , నసీమ్ తదితరులు పాల్గొన్నారు..

# రియల్ పోలీస్.... రియల్ హీరో ఎస్ఐ నాగుల మీరా



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆయన ఒక ఫోన్ కొడితే గజ ఈతగాలని పిలిపించవచ్చు. ఆయన ఆర్డర్ వేస్తే అతని కింద స్టాఫ్ ని పంపించవచ్చు. సమస్య తనదిగా భావించాడు అందుకే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చింతకాని నేరడ మధ్య దాసర బంధం వద్ద ప్రవహిస్తున్న వరద నీటిలోకి ఒక వ్యక్తి కొట్టుకొని రావటం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ నాగుల్ మీరా రంగంలోకి దిగి స్వయంగా తానే వరదలోకి వెళ్లి దాదాపు రెండు గంటలు పాటు శ్రమించి బాధితుడి కాపాడారు. ఎస్సై నాగుల్ మీరా ధైర్యసహసాలకు అందరూ అభినందిస్తున్నారు.



# లక్ష బిల్వార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,తెలంగాణ ముచ్చట్లు:** పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో చివరి శ్రావణ సోమవారం సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి బిల్వ పత్రులతో అభిషేకం చేశారు. అనంతరం అర్చక దంపతులు తిప్పయ్యస్వామి, నీలమ్మ శివునికి లక్ష బిల్వార్చన విశిష్టతను వివరించారు. ఆ తర్వాత మహ మంగళహారతి చేపట్టిన తర్వాత తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతలు కట్టా సురేష్ గుప్తా, గణేశ్ కుమార్, ఆనంద్ గౌడ్, బోయ రవి కుమార్, కున్ని నాగేందర్, శ్రీనివాస్, కావలి రాజేందర్, నూరుద్దీన్, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్ మృతి...నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన తన బాబాయ్ కె.గోపాల్ రెడ్డి సోమవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాబాయ్ గోపాల్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అధైర్య పడొద్దని కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు.ఎమ్మెల్యే వెంట వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వెంకట్రాం రెడ్డి అల్వాల గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.

# మర్రికుంట చెరువులోని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించడంతో వనపర్తి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు,వాగులు జలకళతో నిండుకున్నాయి. మర్రికుంట చెరువును సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అలుగు దగ్గర గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఆప్రాంత ప్రజలు నిరంజన్ రెడ్డి గారితో మాట్లాడుతూ ఒకనాడు ఈ చెరువు శిథిలమై అన్యాక్రాంతమై కంపచెట్లతో నిండుకోనీ ఉండేది అని మీ కృషివల్ల చెరువు చుట్టూ కరకట్ట నిర్మితమై సుందరమైన కట్టనిర్మాణంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి కట్టమీదుగా పట్టణానికి రహదారి ఏర్పాటు చేశారు అని అన్నారు.చెరువు పునరుద్ధరణతో దిగువ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఉంది అని చెబుతూ నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సంపత్ కుమార్ రెడ్డి, ఎర్పుల. తిరుపతయ్య, చిట్యాల. రాము, దేవర్ల.నరసింహ,నాగేంద్రము,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## రీజినల్ ఆర్గనైషన్ కమిషనర్ గా బక్క లలిత

**కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు :** దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని కాజీపేట చెందిన బక్క లలిత రీజినల్ ఆర్గనైషన్ కమిషనర్ గా ఎంపికైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ లోని నేషనల్ హెడ్ కోటర్ కు లలిత ఆరు నెలల శిక్షణ నిమిత్తం ఆమె ఢిల్లీకి సోమవారం తెలంగాణ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో కాజీపేట జంక్షన్ నుండి బయలుదేరారు. శిక్షణ అనంతరం లలిత దక్షిణ భారతదేశమునకు ఆర్ ఓ సి గా తిరిగి రావాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణ భారతదేశం నుండి ప్రథమ యువతిగా ఆర్ఓసి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అలాగే నాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ట్రైనింగ్ కమిషనర్లకు ఆర్గనైజేషన్ కమిషనర్ల లతోపాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాధితులకు అన్నదానం చేసిన మహమ్మద్ గౌస్ పాషా



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సోమవారం నాడు రామన్నపేట కాలనీ లో ముత్తగూడెం ఎర్ర పులి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా ఆధ్వర్యంలో వరద బాధితులకు సుమారు 1500 మందికి వారి తరుపున భోజనం అందించటం జరిగింది వారి ఆధ్వర్యంలో వారి టీము మరియు మహమ్మద్ గౌస్ పాష కి హృదయపూర్వక కృతజ్ఞతలు 60 డివిజన్ నుండి సిపిఐ సూర్యారావు కృష్ణమూర్తి కృష్ణ నాగరాజు నాయకులు పాల్గొన్నారు

## చెన్నారెడ్డి నగర్ లో ఇంటిపై కూలిన చెట్టు...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** బారివర్షాల కారణంగా అంబర్పేట్ అంబర్పేట్ డివిజన్ పరిధిలోని చెన్నారెడ్డి నగర్ లో ఇంటి పై ఆదివారం కురిసిన వర్షానికి ఇంటి పై చెట్టు విరిగి పడింది . సమాచారం అందుకున్న డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొన్నారు. వెంటనే డి అర్ యఫ్ సిబ్బంది కి సమాచారం అందించారు . వారు వెంటనే చెట్టు కొమ్మలను క్లియర్ చేయించారు. భారీ వర్షాల కారణంగా డివిజన్ ప్రజలు అప్రమత్త ముగా ఉండాలని అయన సూచించారు. చెట్ల క్రింద, కరెంట్ స్థంబాల క్రింద వాహనాలు నిలుపారాదనీ అయన తెలిపారు.

# వరద ముంపుకుగురై సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి

### -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం పట్టణంలోని 3 టౌన్ ప్రాంతంలో మోతీ నగర్ వెంకటేశ్వర్ నగర్ సుందరయ్య నగర్ ప్రకాష్ నగర్ జూబ్లీ పుర ప్రాంతాలలో ఇటీవల కురిసిన వర్షాలు మున్నేరు పొంగి ఈ ప్రాంతాలలో ఇళ్లను నీట ముంచింది దాని కారణంగా వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయారు అనేక ప్రాంతాలు గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం మునిగిపోయాయి అన్ని వస్తువులు దెబ్బతిన్నాయి సర్వం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహకారం అందించి అండగా నిలబడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈరోజు 35వ డివిజన్ మోతీ నగర్ ప్రాంతాన్ని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మోతీ నగర్ ప్రాంతంలో కాలువడు ప్రాంతంలో వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ ప్రాంతాలు వరద ముంపుకో తీవ్రంగా ఇల్లు దెబ్బ అనేక ఇల్లు కూలిపోయాయని అనేక ఇంటి ప్రహరీ గోడలు కూలిపోయాయని ఇళ్లల్లో ప్రతి వస్తువు దెబ్బతిన్నదని కూలర్లు ఫ్రిజ్లు వంట సామాగ్రి మంచాలు పరుపులు కుట్టు మిషన్లు టీవీలు విలువైన డాక్యుమెంట్స్ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు బియ్యం బస్తాలు కందిపప్పు నిత్యవసర వస్తువులు నీట మునిగి బురదలో కురుక ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు కనివిని జరగలేదని ఖమ్మం నగరంలో ఇంత పెద్ద ఎత్తున మొదటిసారిగా వరద ముంపు గురైందని అన్నారు జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కలెక్టర్ ఎస్పీ యుద్ధ ప్రాతిపదికపై సహకార చర్యలను చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పర్యటించిన ప్రతినిధి బృందంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుల యర్రా శ్రీకాంత్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం కళ్యాణం వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీజిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు త్రి టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు 35వ డివిజన్ కార్పొరేటర్ బెల్లంపల్లి వెంకట్రావు బండారు యాకయ్య బజ్జూరి రమణారెడ్డి తమ్మినేని రంగారావు ఎస్.కె అమీనా ఎస్ కే జానీ తదితరులు ఉన్నారు.

## ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్





Dayspring Theological University

DAYSPRING THEOLOGICAL UNIVERSITY EDUCATIONAL NETWORK

Has conferred upon

Dr. Sura Srinivas(Chanti Mudhiraj)

The Distinguished Honorary Doctorate in

Social Service

Together with all the honors and responsibilities pertaining thereto. In witness whereof we have hereto affixed our seal and our signatures at theTeaching Center in Dallas, Texas, USA, this 2nd day of September, year 2024, upon the recommendation of the University faculty and by virtue of the authority vested in the Advisory Board and our affiliated partners. School of Ministry & School of Counseling are Certified Academic Institutions of Transworld Accrediting Commission International.

Dr. Adrian Najera
President

Dr. Daniel Karthikeyan
Chairman

Dr. Fernando Quiles
Chancellor

Dr. Hilda Gaytan
Faculty Dean

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు,సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు బాసటగా నిలవండి

### -బాధితులకు నష్ట పరిహారం అందించి అన్ని విధాలా ఆదుకోవాలి

### -మాజీ ఎంపీ నామ డిమాండ్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వరదల తాకిడికి పలు ప్రాంతాలు నీట మునిగాయని, తద్వారా జనజీవనం స్తంభించిపోయిందని ఆయన పేర్కొన్నారు. పలు ఇళ్లలో నిత్యవసర వస్తువులు, ఇంటి సామాగ్రి, ఎలక్ట్రిక్ పరికరాలు, ద్విచక్ర వాహనాలు, కార్లు కొట్టుకుపోయి తీవ్ర ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. నష్టపోయిన బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలా ఆదుకోవాలని అలానే పునరావాస ఏర్పాట్లను చేయాలని ఆయన కోరారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టి, బాధితులకు ఆహారం, నీరు, మందులు వంటి అవసరాలను తక్షణం అందించి వారికి బాసటగా నిలవాలని సూచించారు. అనంతరం, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు, ప్రతి కుటుంబానికి నష్టపరిహారం కోసం అంచనా వేయించాలని, వారందరికీ తగిన నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించటం తో పాటు వారికి తగిన పరిహారం అందించాలన్నారు. ఈ విపత్తు సమయంలో ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి, నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రేటర్ తరహా జిల్లాల్లో భారీ వర్షాలు... నిండుకుండలా చెరువులు...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 2 :** గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజంతా ముసురుగా ఉండడంతో చలి తీవ్రత పెరిగింది. మహా నగరం తడిసి ముద్దయింది. రాత్రి 9గంటల తర్వాత వాన దంచి కొట్టడం తో రహదారులు లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. సికింద్రాబాద్. మాధ పూర్. యూసుఫ్ గూడా ఎర్రగడ్డ మెహిది పట్నం. బంజారాహిల్స్. గచ్చిబౌలి. సెక్రటేరియట్ ప్రాంతాల్లో వర్షం తో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. హుసేన్ సాగర్ నిండు కుండల ఏర్పడింది. కూకట్ పల్లి నాళాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడం తో సాగర్ కు భారీ నీరు చేరుతుంది. నీటి మట్టం పెరగడం తో ట్యాంక్ లేవల్ దాటడం తో తూముల ద్వారా నీటిని వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జి హెచ్ ఎం సి అప్రమత్తం చేసింది.

# మరపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి

### - కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : వన్నెల రమణారెడ్డి

### - కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న డాక్టర్ వైఎస్ఆర్ మరపురాని మహానేత అని అన్నారు. ఈ నేపథ్యంలో స్వర్గీయ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,బోయిని ఎల్లేష్,ఎండీ బాబు,అక్కెనపల్లి ఉపేందర్,సంబ లక్ష్మీరాజం, నాగుల వంశీ గౌడ్,నిమ్మ వినోద్ రెడ్డి,పిట్టల మోహన్,నల్ల మోహన్,జంగం సత్యం , పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, అమ్మిగల్ల గోపాల్,గంగిపల్లి లచ్చయ్య,మెరుపుల మహేష్,ద్యావ మహిపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,దండు రవి, మ్యాన కరుణాకర్, బోయిని పరశురాం,గుంటి జలంధర్, అంజయ్య,సాయి యాదవ్, వెంకటేష్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండగా నిలిచేందుకే వచ్చా....

- ప్రాథమిక నష్ట అంచనా వ్యయం రూ.5,438 కోట్లు
- భారీ వర్షాలతో 16 మంది ప్రాణాలు కోల్పోయారు..
- మంత్రులు, అధికారులు బాగా పని చేశారు..
- ప్రతిపక్ష నేత మౌన ముద్ర ఎందుకు...?
- దోచుకున్న సొమ్ములో రూ.వెయ్యో.. రూ.2 వేల కోట్లో బాధితులకు సహాయం చేయండి
- మాకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదు...
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి..
- ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఖమ్మంలో పలు కాలనీల్లో పర్యటించి బాధితులకు ఓదార్పు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అండగా నిలిచేందుకే వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి తొలుత సూర్యాపేట జిల్లాకు చేరుకున్నారు. వరద నష్టాలపై మోతెలో సమీక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకన్ గూడెం వద్ద పాలేరు కాలువ పొంగి రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. అనంతరం పాలేరు ఎడమ కాలువ గండి పడడంతో దానిని పరిశీలించారు. అక్కడి నుంచి ఖమ్మం చేరుకున్నారు. మున్నేరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన పోలేపల్లి, పెద్ద తండా, బొక్కలగడ్డ కాలనీలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని,రహదారులు, కాలువలు, చెరువులకు గండ్లు పడడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని... ప్రాథమికంగా రూ.5,438 కోట్ల ఆస్తి నష్టం వాటిలినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా వర్షాలు కురుస్తున్నాయని, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోనూ వర్షాలు పడుతున్నాయని సమాచారం అందిందిన్నారు. ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. కొద్దిగా తెరిపి ఇవ్వగానే పూర్తి స్థాయి నష్టం అంచనాలు వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**కంటిపై కునుకు లేకుండా...**

రెండు రోజుల క్రితం వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, డిజాస్టర్ రెస్పాన్స్ కమిషనర్, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని, కంటిపై కునుకు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం బాధితులకు కల్పించేందుకు స్వయంగా వచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు బాధతో ఉన్నారని ఈ సమయంలో పర్యటనకు వద్దని కొందరు సూచించారని, ప్రజలు బాధలో ఉన్నప్పుడే అండగా ఉండాలని, సంతోషంలో ఉన్నప్పుడు అవసరం లేదని చెప్పి తాను వచ్చానని చెప్పారు.. మున్నేరు వరద బాధితుల ఇళ్లను, వారిని చూసినప్పుడు కలిగిన నష్టాన్ని మాటల్లో చెప్పలేమని, తమకు ఊహ వచ్చిన తర్వాత ఇంత వర్షాన్ని, వరదను చూడలేదని 70-80 ఏళ్ల వృద్ధులు చెప్పారని సీఎం తెలిపారు. వాళ్లకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని, ఇంట్లో టీవీ, ఫ్రిజ్‌తో సహా బియ్యం, పప్పులు, ఉప్పులు మొత్తం కోల్పోయారని, వారికి తక్షణ ఉపశమనం కింద రూ.పది వేల చొప్పున అందజేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

**విదేశాల్లో ఎంజాయ్ చేయండి... విమర్శలు మానండి...**

తమకు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి మంత్రులు, అధికారులు తాను ఊహించన దానికన్నా అద్భుతంగా పని చేస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్ధ రాత్రి దాటినా క్షేత్ర స్థాయిలో ఉన్నారని కితాబునిచ్చారు. మంత్రి ఉత్తమ్ ఢిల్లీ నుంచి హుటాహుటిన వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. పొరుగు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలు, తమ పార్టీకి చెందిన షర్మిల వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల్లోకి వెళుతున్నారని, ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటూ మౌన ముద్రలో ఉన్నారని, కేటీఆర్ స్నేహితులతో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ అమెరికాలో స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ క్షేత్రంలో ఉన్న తమ మంత్రులపై విమర్శలు చేయడం మానుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పర్యటించాలని తాను కోరానని, ప్రధాన ప్రతిపక్షం ఎందుకు కేంద్రాన్ని ఆ విషయం కోరదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**కల్వకుంట్ల కుటుంబం చిల్లిగవ్వ ఇవ్వదు...**

రాష్ట్రంలో వరద కష్టాలకు చలించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొంత సహాయం ప్రకటించారని, రూ.లక్షల కోట్లు సంపాదించిన కల్వకుంట్ల కుటుంబం మాత్రం చిల్లి గవ్వ సహాయం చేయరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.వెయ్యి కోట్లో.. రూ.2 వేల కోట్లో వరద సహాయ కింద ప్రకటించి తమ పాపాలకు ప్రాయాశ్చితం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు...

**తీరు మార్చుకోకపోతే కష్టం...**

వరదలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు శుభ్రత చర్యలు చేపట్టాలని, వైద్యారోగ్య శాఖాధికారులు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, ఎకరా పంట నష్టానికి రూ.పది వేలు, పాడి పశువులకు రూ.50 వేలు, మేకలు, గొర్రెలు చనిపోతే రూ.5 వేల చొప్పున పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి శాఖలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని, తాము ఆ విధులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మీడియా కూడా నిజమైన సమస్యలను వెలికితీసి చూపాలని ముఖ్యమంత్రి కోరారు. కొన్ని పార్టీలకు చెందిన పత్రికలు, టీవీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని మీడియా అని తాము అనుకోవడం లేదన్నారు. వారు తీరుమార్చుకోవాలని లేకుంటే, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో తీర్పులే వారి పార్టీలకు భవిష్యత్‌లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# జమ్మికుంట- కరీంనగర్ వెళ్లే రోడ్డు మార్గాలు జలమయం-రాకపోకలు బంద్

- పొంగిపొర్లుతున్న చెరువులు, చెక్ డ్యాములు
- అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** వీణవంక, వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం వీణవంక మండలంలో 26 గ్రామాలు చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, సాధారణ జనజీవనం ఎక్కడికక్కెడ స్తంభించిపోయింది. వీణవంక- నర్సింగపూర్ గ్రామాల మధ్య ఉన్నటువంటి 20 మోరిల వద్ద, నూతన బ్రిడ్జి పనులు జరుగుతుండగా, ప్రక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు మార్గం వరద నీటి ప్రవాహానికి పూర్తి జలమయం కాగా, జమ్మికుంట- వీణవంక మధ్య మండలాల మధ్య రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. అలాగే మామిడాలపల్లి పరిధిలోని గొల్లపల్లి %- % పచ్చునూరు మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండగా, ప్రక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు మార్గం వరద నీటికి కొట్టుకునే ప్రమాదం ఉన్నందున, వరద నీరు పెరగడంతో ప్రమాదాన్ని ముందే పసిగట్టిన,అదే గ్రామానికి చెందిన యువకులు ముందు చూపుతో బారికేడ్ల ను ఏర్పాటు చేశారు. కనపర్తి గ్రామానికి వెళ్లకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గం పైకి, వరద నీరు పెరగడంతో రాకపోకలు స్తంభించాయి.వీణవంక మండల కేంద్రం పరిధిలోనున్న చెక్ డ్యాములు , కల్వల ప్రాజెక్టు నుండి వస్తున్న





వరదనీటికి వీణవంక వాగు వరద ఉధృతి పెరుగుతూ చెక్ డ్యాముల పొంగిపొర్లుతున్నాయి. వర్షాల కారణంగా మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జిల్లా కేంద్రంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి శనివారం అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో సహాయక చర్యల్లో పాల్గొనండి


**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సత్తుపల్లి )తెలంగాణ ముచ్చట్లు :** నియోజకవర్గంలో అతి భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో మున్సిపాలిటీ లో నాళాలు ,డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. లోటట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా పంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా వర్షం నీరు లోతట్టు ప్రాంతాలకు పంపేలాగా చర్యలు చేపట్టండి. అధికారులను సమన్వయం చేసుకుని సహాయక చర్యల్లో పాల్గొనండి. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,ఎమ్మెల్యే సత్తుపల్లి నియోజకవర్గం.

# అభివృద్ధి...సంక్షేమానికి దిక్సూచి డాక్టర్ వైఎస్ఆర్

- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు
- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్

**సిరిసిల్ల, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద బోయినిపల్లి సెస్ డైరెక్టర్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు,అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టెపల్లి సుధాకర్ సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ వ వా ట్లా డ ు తూ అభివృద్ధికి,సంక్షేమానికి డాక్టర్ వైయస్ఆర్ దిక్సూచి అని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన సేవలను కొనియాడారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# భారీ వర్షాల నేపథ్యంలో చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి

## - అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లొద్దు
## - చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** చొప్పదండి నియోజకవర్గంలో గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప బయటికి ఎవరూ రావద్దని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, తాత్కాలిక నిర్మాణాలు లేదా శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో సహాయక చర్యల్లో భాగస్వామ్యులై వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సత్యం పిలుపునిచ్చారు.

# బాలవికాస అధ్వర్యంలో కాఫేడ్ వారి సహకారంతో చేతి పంపులు ఏర్పాటు




**ములుగు జిల్లా, కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** బాల వికాస స్వచ్ఛంద సంస్థ వరంగల్ మరియు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం వారి సంయుక్త అధ్వర్యంలో వాజేడు మండలం కొప్పుసూరు గ్రామాలకు బోర్ వేల్ వేయడం జరిగింది. మారుమూల గ్రామాలలో నీటి సమస్యల తో ఇబ్బంది పడుతున్న గ్రామాలను గుర్తించి కాఫేడ్ సంస్థ వారు బాలవికాస వారికి తెలియ చేయటం జరిగింది. బాలవికాస కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. కెనడా దేశం లోని పేరన్ వుడ్ పారశాల విద్యార్థుల సహకరం తో ఈ బోర్ వేల్ వేయడం జరిగింది అని తెలియ జెసారు. గ్రామస్తులు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ వారికి బాల వికాస స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ ప్రశాంత్, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు వాజేడు మండల కోఆర్డినేటర్ జి. కామేష్, గ్రామస్తులు, వివోఏ సాధనపల్లి, సంధ్యారాణి పాల్గొన్నారు.

# హెల్ప్ డెస్క్ ప్రారంభించిన సుడా చైర్మన్



**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 03 :** ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి.నేడు ఆయన వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సిఎంఆర్ ఫ్ తో పాటు ఆరు గ్యారంటీలకు సంబంధించిన అవగాహన మరియు వివిధ సమస్యల పరిష్కారానికై హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని నరేందర్ రెడ్డి అన్నారు.

# పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## - వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 02 :** నిరంతరం పేదల సంక్షేమం కోసం పరితపించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వైఎస్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సోమవారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కాలంలో తెలంగాణలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి రూపకల్ప చేశారని తెలిపారు. జలయజ్ఞ ప్రదాతగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించి దేశంలోనే అత్యు త్తమ ముఖ్యమంత్రిగా పేరు సంపాదించారని చెప్పారు. రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్ పథకానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొట్టమొదట సంతకం చేసిన మహానీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. దీంతోపాటు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేదలు ఇబ్బందులు పడవద్దని ఆరోగ్యశ్రీ, పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. వీటితోపాటు అనేక పథకాలు ప్రారంభించి పేదల సంక్షేమానికి కృషి చేశారని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మనకొండూర్ శాసనసభ్యులు గౌ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారితో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ గారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు

## -ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాచలం కాలేజీ గ్రౌండ్ సెంటర్ నందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత అంబులెన్స్ సేవలు,ఫీజు రీయింబర్స్మెంట్ ప్రారంభిం చారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా ముద్ర వేసుకున్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, నర్రా రాము, చుక్క సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, పుల్లగిరి నాగేంద్ర, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, దుర్గ ప్రసాద్, కల్లూరి భాను తదితరులు పాల్గొన్నారు.



# వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు బ్రతికే ఉన్నాయ్...

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** సోమవారం రోజు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీ. శే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భముగా హైదారాబాద్ కర్మనఘాట్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అర్. యమ్. పి ల కు పారామెడికల్ శిక్షణ ఇప్పించి ,వారి సేవలను వినియోగించు కున్నారు.గ్రామీణ పట్టణ పేద ప్రజానీకానికి సేవలు వి నియోగానికి ప్రభుత్వ జీ ఓ ను జారీ చేసిన మహామనిషి కి నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. అర్ యమ్ పి లకు బ్రతుకు భరోసాను కల్పించారు. వారు నిర్మించిన ఆరోగ్యశ్రీ పేదలకు వర్మలాంటిది అని రాష్ట్ర ఉపాధ్యక్షులు బీమానాథుని సదానందం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్యూనిటీ పారా మెడిక్ వైద్యుల ఐక్యవేదిక (అశోక్ ఉక్కుల )రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమ నాథుని సదానందం అర్. యమ్. పి వైద్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ఉధృతికి కొట్టుకుపోయిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ,కాలువను పూర్తిగా పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు పర్యటనలో , మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, , ఎంపీ రఘురాం రెడ్డి,ఉన్నత అధికారులు,తదితరులు ఉన్నారు.

# రైతులతో పాటు డ్వాక్రా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

## - ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీతామాలక్ష్మి
## - రాష్ట్ర ప్రభుత్వాం పై డిమాండ్

**భద్రాద్రి, కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** దుమ్ముగూడెం మండలం యలమంచి సీతారామయ్య భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభ కాశీనాగారం మాజీ సర్పంచ్ పూనేం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సీత హమాలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఏ విధంగా అయితే బ్యాంకు రుణాలు మాఫీ చేశారో అదేవిధంగా మా డ్వాక్రా మహిళలు కు ఉన్న బ్యాంకు రుణాలు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఇంటి స్థలాలు లేని వారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని హామీ అన్నారు.

# సినిమా న్యూస్



## జయాబచ్చన్ వివాదంలోనూ తలపెట్టిన కంగన!




ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్ జయాబచ్చన్‌ని ఉద్దేశించి జయా అమితాబ్ బచ్చన్ అంటూ సంబోధించి సంగతి తెలిసిందే. దీంతో జయాబచ్చన్ ని అలా పిలవడంపై అమె అభ్యంతరం వ్యక్తం చేసారు. 'జయాబచ్చన్' అంటే సరిపోతుందని..అంతగా సాగదీసి చెప్పాల్సిన పనిలేదన్నారు. తాజాగా ఈ వివాదంలోకి బాలీవుడ్ నటి, మండి నియోజక వర్గం ఎంపీ కంగన రనౌత్ వేలు పెట్టింది. జయాబచ్చన్ స్పందించిన తీరును ఆమె తప్పు బట్టింది. %-%ఈ విధమైన అహంకార వైఖరి ఉంటే కుటుంబ సభ్యుల మధ్య ఉన్న బంధంలోనూ ఇబ్బందులు ఎదురవుతాయి. మనుషులెప్పుడు ఒకరికొకరు కలిసి ఉండాలి. ఇలాంటి కఠిన వైఖరితో వారిని విడదీయకూడదు. మన పేరు వెనుక మరో వ్యక్తి పేరు వచ్చి చేరినంతనే కొంత మంది కోపానికి గురవుతున్నారు. తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అంతమాత్రానికే తమ గుర్తింపు పోతుందనే అందోళనకు గురవుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు నాకు బాధగా ఉంటుందని వ్యంగ్యంగా అంది. ఇది అవమానకర విషయం. స్త్రీ-పురుషుల మధ్య అందమైన వ్యత్యాసాన్ని ప్రకృతి సృష్టించింది. దాన్ని కొందరు వివక్షగా చూస్తున్నారు. స్త్రీ-పురుషులు కలిసినప్పుడే జీవితం అందంగా ఉంటుంది. పార్లమెంట్ వేదికగా పేర్ల విషయంలో వివాదం అన్నది చాలా చిన్నది%-% అని అంది. మరి కంగన వ్యాఖ్యలపై జయాబచ్చన్ కౌంటర్ ఇస్తారా? అన్నది చూడాలి. పార్లమెంట్ రికార్డుల్లో జయా అమితాబ్ బచ్చన్ అని ఉంటుందని నారయణ్ సింగ్ అనగా, మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా? అంటూ జయా బచ్చన్ ఒకింత అసహనానికి లోనయ్యారు.

## మరో సూపర్ స్టార్ తో నమ్రత ఇలా!




సూపర్ స్టార్ మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నెట్టింట యమా యాక్టివ్ గా ఉంటారు. మహేష్ అప్ డేట్స్ తో పాటు గౌతమ్, సితారలకు సంబంధించి ప్రతీ విషయం చెబుతుంటారు. ఇక వెకేషన్లకు వెళ్తే అక్కడ మూవ్ మెంట్స్ అన్నింటిని ఫోటోల రూపంలో అభిమానులకు చేర వేస్తుంటారు. ఆమె బయట వ్యక్తులతో ఫోటోలు పంచుకోవడం అన్నది చాలా రేర్.తనకి బాగా సన్నిహితులు అయితే తప్ప ఫోటోలు దిగరు. మహేష్ తో వివాహమైన తర్వాత పూర్తిగా అలాంటి వాటికి దూరంగా ఉన్నారు. అయితే తాజాగా ఓ సూపర్ స్టార్ కలిసానంటూ మరో ఫోటో పంచుకున్నారు. అతను మరెవరో కాదు టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్. యుఎస్ ఓపెన్ మ్యాచ్‌కు వెళ్లిన సమయంలో స్టార్ టెన్నిస్ క్రీడాకారుడిని నమ్రత కలుసుకున్నారు. ఆ సందర్భంగానే నోవాక్ తో ఇలా ఫోటో పంచుకున్నారు. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో నోవాక్ బంగారు పతకాన్ని గెలుచుకున్న సంగతి తెలిసిందే. కానీ నోవాక్ యూఎస్ ఓపెన్‌లో మాత్రం ముందుగానే నిష్క్రమించాడు. అత్యధిక గ్రాండ్ స్లామ్ సాధించిన విజేత గురించి ఇలా రాసుకొచ్చారు. %-%మరో సూపర్ స్టార్‌ని కలవడం ఆనందంగా ఉంది. ఇది గొప్ప గౌరవం%-% అని అన్నారు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. లెజెండరీ స్పోర్ట్స్ పర్సన్ తో నమ్రతని ఇలా చూడటం సంతోషంగా ఉందని అభిమానులు పోస్టులు పెడుతున్నారు. మరి ఈ పిక్ పై మహేష్ ఎలా స్పందిస్తారో చూడాలి. ప్రస్తుతం మహేష్ ...రాజమౌళి సినిమా పనుల్లో బిజీ అయిన సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా న్యూ లుక్ కోసం తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే లాంగ్ హెయిర్ స్టైల్ లుక్ లో ఆకట్టుకుంటోన్న సంగతి తెలిసిందే.

## ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో



తమిళ చిత్రం 'విరాటు' తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమా తో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్ లో ప్రగ్యా వరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్ లో ఉన్న చాలా మంది యంగ్ హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యా తో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారి లేత గోధుమ రంగు లో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా పాపం ప్రగ్యా జైస్వాల్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## కంఫర్ట్ జోన్ అంటే నాకు మహా బోరింగ్!



అనుపమ పరమేశ్వరన్ కెరీర్ ఇప్పుడు జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. రౌడీబోయ్స్ విజయం తర్వాత అమ్మడి జర్నీ ఊహించనంతగా సాగుతుంది. వరుస విజయాలతో తానో బ్రాండ్ బ్యూటీనని మార్కెట్ లో ప్రూవ్ చేస్తోంది. ఈ ఏడాది టిల్లు స్క్వేర్ తో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం అమ్మడి బిజీ షెడ్యూల్ చేస్తే వచ్చే ఏడాది వరకూ డేట్లు కేటాయించే పరిస్థితి లేదు. అన్ని సినిమా షూటింగ్ లతో బిజీగా ఉంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో రెడీగా ఆరు సినిమాలున్నాయి. అవన్నీ రిలీజ్ అవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కెరీర్ జర్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. %-%భిన్నమైన సినిమాల ప్రయాణమంటేనే నాకు ఇష్టం. అది మాత్రమే ఓ కొత్త అనుభూతిని అందిస్తుంది. నటిగా పరిపూర్ణ తృప్తిని కలిగిస్తుంది. కంపర్ట్ జోన్ లో సినిమాలు చేయడం అస్సలు ఇష్టం ఉండదు. అలా పని చేయడం నాకు చాలా బోరింగ్ గా అనిపిస్తుంది. అందుకే నేనెప్పుడు ప్రయోగాలు చేయాల నుకుంటా. ఏ పాత్ర చేసినా అందులో నాకు నటిగా సవాల్ విసిరే సన్నివేశాలు ఉండాలని కోరుకుంటా. సెట్లో దర్శకుడు రీటెక్స్ అడిగినప్పుడు నాలో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఎన్ని టేక్ లు అడిగినా విసుగు చెందకుండా పనిచేయడం అంటే ఎంతో ఇష్టం. అలా అడిగిన దర్శకులపై నాకు ప్రత్యేకమైన అభిప్రాయం ఉంటుంది. బాగా నటించావ్ అనే ప్రశంస కంటే? రీటేక్ అనే పదమే నా చెవులకు ఇంపుగా అనిపిస్తుంది. నటిగా ఎంత పరిణితి చెందిదో అంత గొప్పగా నటించడానికి .. మంచి ఔట్ ఫుట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏదైనా నిరంతరం పని చేస్తూ ఉంటేనే ఆ రకమైన అనుభవం సంపాదించగలం. ఇన్నేళ్ల కెరీర్ లో ఎన్నో పరాజయాల నుంచి నేను నేర్చుకున్నవి ఇవి%-% అని అంది.

## నీలో ఇదే ఫైర్ కంటున్యూ అవ్వాలి బాబాయ్!




నేడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కావడంతో అర్ధరాత్రి నుంచే సోషల్ మీడియా వేదికగా శుభా కాంక్షలు పోటెత్తిన సంగతి తెలి సిందే. మెగాప్రేక్షకాభిమానులంతా అభిమాన హీరోకి ప్రత్యేకంగా విషెస్ తెలియజేస్తున్నారు. ఇండస్ట్రీ సహా రాజకీయాల వరకూ అంతా నేటి సోషల్ మీడియా అంతటా పవన్ మయం అయింది. ఇక మెగాఫ్యామిలీ హీరోలంతా పవన్ కి ప్రత్యేకంగా విషెస్ తెలియజేసారు. చిరంజీవి నుంచి బంధువర్గం అంతా తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ క్రమంలో మెగా హీరో వరుణ్ తేజ్ ఓ పాత ఫోటోని షేర్ చేసి పవన్ కళ్యాణ్ కి స్పెషల్ బర్త్డే విషెస్ తెలిపాడు. ఆ ఫోటోను పరిశీలిస్తే పవన్ కళ్యాణ్ సోఫాలా కూర్చుని కింద కుర్చున్న వరుణ్ తేజ్ తోడల మీద పీకే కాళ్లు పెట్టాడు. వాటిని ఎంతో శ్రద్ధగా వరుణ్ తేజ్ పడుతున్నాడు. దీంతో వరుణ్ తేజ్ బాబాలా మారిపోయి వరుణ్ తేజ్ ని దీవిస్తున్నాడు. పీకేతో పాటు ఆ పక్కనే మరో బాలుడు పీకే చేతు లు పట్టడం గమనించొచ్చు. ఈ పిక్ షేర్ చేస్తూ వరుణ్ ఇలా రాసుకొచ్చాడు. హ్యాపీ బర్త్ డే బాబాయ్.. నిన్ను చూస్తూనే మేము పెరి గాము. నువ్వు ఎంచుకున్న మార్గం, వేరే వాళ్లకు సహాయం చేసే విధానం మాకు స్ఫూర్తినిచ్చింది. ఇదే ఫైర్ నీలో కంటిన్యూ అవ్వాలి. నువ్వు మరింత ఆరోగ్యంగా, బలంగా ఉండాలి.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com